www.dainamicnews.com

శుభోదయ

డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్

CELL : 96523 03089

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | బుధవారం 28 అక్టోబర్ 2026 | వెల : 4/-

సాంకేతిక రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

న్యూఢిల్లీ : సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో సరికొత్త ఆలోచనలు, అపారమైన ఆత్మవిశ్వాసంతో భారత్ ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కీలకమైన సాంకేతిక రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థాయికి దేశం ఎదగాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భారత్‌ను ప్రపంచ సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. దిల్లీలోని భారత్ మండపం వేదికగా నిర్వహించిన లిలి'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్'లిలిను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలు, ఆవిష్కరణల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భారత్ కూడా తన సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని పేర్కొన్నారు. కొత్త ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం, స్వదేశీ సాంకేతికతలను అభివృద్ధి చేయడం, దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.



స్వదేశీ సాంకేతికతకు ప్రాధాన్యం

భారత్‌లో తయారవుతున్న సాంకేతిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు పెరుగుతోందని మోదీ పేర్కొన్నారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో దేశం సాధిస్తున్న పురోగతి కీలకమని తెలిపారు. భారతదేశంలో తయారైన చిప్స్ తొలి షిప్‌మెంట్లు ప్రపంచ దేశాలకు చేరుకోవడం ప్రారంభమైందని గుర్తుచేశారు. ఇది దేశీయ తయారీ రంగం, సాంకేతిక స్వావలంబన దిశగా సాగుతున్న ప్రయాణంలో ముఖ్యమైన ముందడుగు అని వివరించారు. సెమీకండక్టర్లు ఆధునిక ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత, టెలికమ్యూనికేషన్లు, ఆటోమొబైల్, కృత్రిమ మేధస్సు వంటి అనేక రంగాలకు కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో చిప్‌ల తయారీ, పరిశోధన, రూపకల్పన, సంబంధిత పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా దేశీయ అవసరాలను తీర్చడంతోపాటు అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో భారత్ తన పాత్రను పెంచుకోవచ్చని భావిస్తున్నారు.

బ్యాటరీ నిల్వల్లోనూ స్వయం సమృద్ధి

శక్తి నిల్వ వ్యవస్థల అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ప్రధాని తెలిపారు. దేశంలో లభించే ముడి పదార్థాలను సమర్థంగా వినియోగించుకుంటూ బ్యాటరీ నిల్వల సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్న తరుణంలో విద్యుత్‌ను నిల్వ చేసుకునే సాంకేతికతలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ రంగంలో దేశీయ పరిజ్ఞానం, తయారీ సామర్థ్యాలను పెంపొందించుకోవడం వల్ల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. బ్యాటరీ సాంకేతికతలో పురోగతి సాధించడం ద్వారా విద్యుత్ వాహనాలు, సౌర విద్యుత్, పవన విద్యుత్ వంటి రంగాలకు మరింత ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఈ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించడం, నూతన పరిష్కారాలను అభివృద్ధి చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు, పారిశ్రామిక రంగానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని భావిస్తున్నారు.

అణు రంగం నుంచి అంతరిక్షం వరకు

అణుశక్తి, అంతరిక్ష పరిశోధనలు, కృత్రిమ మేధస్సు (ఏఐ), సెమీకండక్టర్ల వంటి కీలక రంగాల్లో భారత్ తన సామర్థ్యాలను విస్తరించుకుంటోందని మోదీ తెలిపారు. ప్రతి రంగానికి ప్రత్యేకమైన అవసరాలు, సవాళ్లు ఉన్నప్పటికీ వాటన్నింటిలోనూ స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యం ఉమ్మడిగా ఉందన్నారు. పరిశోధనల ద్వారా కొత్త పరిష్కారాలను కనుగొనడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం దేశ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో పరిశోధనలు, ఉపగ్రహ సాంకేతికత, సమాచార వ్యవస్థలు దేశానికి కొత్త అవకాశాలను అందిస్తున్నాయి. అదే సమయంలో కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, డేటా ఆధారిత పరిష్కారాలు పరిశ్రమలు, వైద్యం, వ్యవసాయం, విద్య, రవాణా వంటి అనేక రంగాల్లో మార్పులకు దారితీస్తున్నాయి. ఈ పరిణామాలను సద్వినియోగం చేసుకుంటూ భారతీయ సంస్థలు, పరిశోధకులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

భారత పరిష్కారాలు ప్రపంచానికి ఉపయోగపడాలి

భారత్‌లోని సమస్యలకు పరిష్కారాలు కనుగొనే క్రమంలో అభివృద్ధి చేసే సాంకేతికతలు ప్రపంచంలోని అనేక ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని మోదీ పేర్కొన్నారు. దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన పరిష్కారాలను అంతర్జాతీయ స్థాయిలోనూ వినియోగించుకునేలా అభివృద్ధి చేయాలని సూచించారు. భారతీయ సాంకేతికతలపై నమ్మకాన్ని పెంపొందించడంతోపాటు వాటి నాణ్యత, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని అన్నారు. భారత్ అభివృద్ధి చేసిన డిజిటల్ సాంకేతికతలు, 5జీ సేవలను ఈ సందర్భంగా ఉదాహరణలుగా ప్రస్తావించారు. డిజిటల్ పరిజ్ఞానం ప్రజలకు సేవలను వేగంగా అందించడంలో, సమాచార మార్పిడిని సులభతరం చేయడంలో, వివిధ రంగాల్లో సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇలాంటి సాంకేతిక పరిష్కారాలను మరింత అభివృద్ధి చేసి ఇతర దేశాలకు కూడా ఉపయోగపడేలా చేయగలిగితే అంతర్జాతీయ సాంకేతిక రంగంలో భారత్ స్థానం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

పరిశోధనలు, ఆవిష్కరణలే అభివృద్ధికి పునాది

ప్రపంచ సాంకేతిక రంగంలో నాయకత్వం సాధించాలంటే పరిశోధనలు, ఆవిష్కరణలకు నిరంతర ప్రోత్సాహం అవసరం. శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఇంజినీర్లు, స్టార్టప్ సంస్థలు, విద్యాసంస్థల మధ్య సమన్వయం పెరగడం కీలకం. కొత్త ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరీక్షించడం, వాటిని వాణిజ్యపరమైన ఉత్పత్తులుగా మార్చడం, దేశీయంగా తయారీ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా భారత్ సాంకేతిక స్వావలంబన దిశగా మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉంది. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో సాధించే పురోగతి కేవలం పారిశ్రామిక అభివృద్ధికే పరిమితం కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు. కీలక సాంకేతికతల్లో దేశీయ సామర్థ్యాలను పెంపొందించుకుంటూ, ప్రపంచ అవసరాలకు అనుగుణమైన పరిష్కారాలను అందించే దేశంగా భారత్ ఎదగాలని స్పష్టం చేశారు. సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ ప్రపంచ సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలవాలన్నదే తమ లక్ష్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఈసీ అఫిడవిట్ మోసపూరితం
ఆ సంస్థకే నష్టం చేకూర్చేలా ఉంది

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌ను కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. ఆ వివరణలో వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం కనిపిస్తోందని తెలిపింది. ఇది ఎన్నికల సంఘం విశ్వసనీయతకే నష్టం కలిగిస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఆ అఫిడవిట్ మోసపూరితంగా ఉందని, పరస్పర విరుద్ధమైన వాదనలతో కూడుకున్నదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. మరోవైపునవంబర్ 1న దిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న ఇండియా కూటమి ర్యాలీకి అనుమతి ఉపసంహరించలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో ఎలాంటి మార్పులూ చేయలేదని ఎన్నికల సంఘం తన అఫిడవిట్‌లో పేర్కొంది. అయితే, ఫారంతోపాటు జతచేసిన కొత్త డిక్లరేషన్ విషయంలో ఈసీ తన వైఖరిని మార్చుకుంటోందని జైరాం రమేశ్ ఆరోపించారు. ఆ డిక్లరేషన్‌ను తప్పనిసరిగా పూర్తి చేయనిదే ఆన్‌లైన్‌లో ఫారం-6 సమర్పించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనలను ఎన్నికల సంఘం ఉల్లంఘించిందని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన కీలక ఉత్తర్వులపై మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు.

ఈసీనెట్ వ్యవస్థపైనా ఆరోపణలు

ఓటర్ల జాబితాల నిర్వహణలో ఈసీనెట్ వ్యవస్థ ద్వారా అధికారాలను కేంద్రీకరించి, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు) తీసుకున్న నిర్ణయాలను పక్కనపెడుతున్నారని జైరాం రమేశ్ ఆరోపించారు. గోవా, బంగాల్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో ఈఆర్ఓల నిర్ణయాలను అధిగమించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఐటీ విభాగం పనితీరుపైనా ఆయన విమర్శలు చేశారు. ఈ విభాగం పారదర్శకంగా వ్యవహరించడం లేదని, తన పరిధిని దాటి నిర్ణయాలు తీసుకుంటోందని కమిషనర్లు గతంలో ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈసీనెట్, ఐటీ విభాగం పనితీరుపై కేబినెట్ కార్యదర్శికి కూడా లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

పిటిషన్లను కొట్టివేయాలని ఈసీ విజ్ఞప్తి

ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలను కాంగ్రెస్ ప్రస్తావించగా, ఎన్నికల సంఘం వాటిని తోసిపుచ్చింది. పిటిషన్లు అపోహలపై ఆధారపడ్డాయని, ఒక వార్తాపత్రిక కథనాన్ని ఆధారంగా చేసుకుని సంస్థపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొంది. ఈ పిటిషన్లను ప్రాథమిక దశలోనే కొట్టివేయాలని సుప్రీంకోర్టును కోరింది.

ర్యాలీకి అనుమతి ఉపసంహరించలేదు

ఇదిలా ఉండగా, రాంలీలా మైదానంలో ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీకి అనుమతి ఉపసంహరించారన్న ఆరోపణలను దిల్లీ పోలీసులు ఖండించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోణంలో ఎన్?ఓసీ జారీ చేసినట్లు వెల్లడించారు. అయితే మైదానానికి సంబంధించిన అధికారుల నుంచి ముందుస్తు అనుమతి పొందడంతో పాటు నిర్దేశించిన నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. అక్టోబర్ 17న కాంగ్రెస్ నేత మనీశ్ ఛత్రత్‌కు పంపిన లేఖ ప్రకారం నవంబర్ 1న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ర్యాలీ నిర్వహించేందుకు అనుమతికి సంబంధించిన ప్రక్రియ చేపట్టారు. ర్యాలీ ప్రాంగణంలో కీలక ప్రాంతాల్లో హైడెఫినిషన్ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం, తాగునీరు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు కల్పించడం వంటి నిబంధనలు విధించారు. ర్యాలీ భద్రత కోసం సుమారు 3,500 మంది పోలీసులను మోహరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దిల్లీ పోలీసులు తెలిపారు. ప్రాంగణాన్ని 14 జోన్లుగా విభజించి, సీసీటీవీ కెమెరాలు, బాడీ కెమెరాలు, నిఘా వాహనాలతో పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. రిజర్వ్ బలగాలకు చెందిన 10 కంపెనీలను కూడా సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణలోనూ కూటమి...

నల్గొండ : ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం రాజకీయంగా తీవ్ర ఆసక్తి రేపుతోంది. ఈ స్థానానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందస్తుగానే మాజీ హెల్త్ డైరెక్టర్, పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించి ప్రచారంలోకి దింపారు. ఇప్పుడు తమ అభ్యర్థికి మద్దతివ్వాలని జనసేన పార్టీ బీజేపీని కోరుతోంది. తెలంగాణలో తాము సొంతంగానే బరిలోకి దిగుతామని, స్థానికంగా పొత్తులు ఉండవని బీజేపీ రాష్ట్ర నాయకులు పైకి ఎంతగా చెబుతున్నప్పటికీ.. జాతీయ స్థాయిలో ఎన్డీయే మిత్రపక్షంగా ఉన్న జనసేన ప్రతిపాదనను పూర్తిగా తిరస్కరించలేని పరిస్థితిలో కమలనాథులు పడిపోయినట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం సాగుతోంది. ఇటీవల బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్, సహ ఇన్‌చార్జుల సమక్షంలో జరిగిన ముఖ్యనేతల భేటీలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొత్తు అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. జనసేనతో అధికారికంగా పొత్తు పెట్టుకుంటే ప్రత్యర్థి పార్టీలు స్థానిక సెంటిమెంట్‌ను అస్త్రంగా చేసుకుంటాయనే ఆందోళనను కొంతమంది రాష్ట్ర నేతలు వ్యక్తం చేసినప్పటికీ.. జాతీయ అధిష్ఠానం స్థాయిలో ఉన్న సమీకరణాల రీత్యా జనసేనను ఆమోదించక తప్పదనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ క్రమంలోనే బీజేపీ ఆశావహుల తుది జాబితాతో పాటు జనసేన అభ్యర్థి గడల శ్రీనివాసరావు పేరును కూడా జాతీయ నాయకత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది. వైద్యశాఖలో సుదీర్ఘ అనుభవం ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావుకు గ్రాడ్యుయేట్లు, ఉద్యోగ వర్గాల్లో ఉన్న పరిచయాలు, సామాజిక వర్గ సమీకరణలు ఈ స్థానంలో సానుకూల అంశాలుగా మారుతున్నాయి. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి వ్యూహాత్మకంగా నియోజకవర్గ సమన్వయకర్తలను సైతం నియమించడంతో జనసేన ప్రచారం ఇప్పటికే వేగవంతమైంది. బీజేపీ తరఫున రేసులో ఉన్న ఇతర ఆశావహుల కంటే గడల శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో ముందంజలో ఉండటం వల్ల, నేరుగా కాకపోయినా పరోక్షంగానైనా ఆయనకు మద్దతు ఇవ్వడమే లాభదాయకమని కమలదళం భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో సొంతంగా బలపడాలని బీజేపీ ప్రయత్నిస్తున్నప్పటికీ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో జనసేనను తెలంగాణలో ఒంటరిని చేయడం సమంజసం కాదని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. దీంతో పొత్తులు ఉండవు అని పైకి గంభీర ప్రకటనలు చేస్తున్నప్పటికీ, అంతర్గతంగా గడల శ్రీనివాసరావుకే మద్దతు పలకక తప్పని పరిస్థితి ఏర్పడింది.

ఇన్‌చార్జి పదవి కాదు.. బాధ్యత: షేరి సతీష్ రెడ్డి

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 27 శుభోదయ డైనమిక్ : కాంగ్రెస్ పార్టీలో ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టడం అంటే కేవలం హోదా, పేరు ప్రతిష్ఠలు పొందడం కాదని, అది పార్టీ పట్ల బాధ్యతతో కూడిన విధి అని మాజీ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి అన్నారు. నిజమైన నాయకత్వం అంటే కార్యకర్తలకు అండగా నిలవడం, పార్టీ అభివృద్ధికి కృషి చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ఇన్‌చార్జి కులాలకు అతీతంగా వ్యవహరిస్తూ అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలను సమానంగా గౌరవించాలని సూచించారు. పార్టీని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాయకులకు తగిన గౌరవం ఇస్తూనే క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో ఇన్‌చార్జిలు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ల వారీగా కార్యకర్తలను కార్యక్రమాలకు తరలించే సమయంలో రవాణా, భోజన సదుపాయాలను తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు అవసరమైన సహాయం అందించి, కష్టసమయాల్లో వారికి తోడుగా నిలవాలని అన్నారు.కేవలం ముందుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరై ఫొటోలు దిగడం, పదవులను వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం నిజమైన నాయకత్వం కాదని ఆయన వ్యాఖ్యానించారు. "పదవి కోసం పార్టీని ఉపయోగించుకోవద్దు.. పార్టీ కోసం పదవిని ఉపయోగించుకోండి" అని పిలుపునిచ్చారు. కార్యకర్తల త్యాగాలు, కృషి వల్ల నాయకులుగా ఎదిగినవారు, అదే కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవాల్సిన బాధ్యత కలిగి ఉంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఉన్న సుదీర్ఘ అనుభవాన్ని ప్రస్తావిస్తూ, నాయకులందరూ పరస్పర గౌరవంతో వ్యవహరించాలని, ఐక్యతతో ముందుకు సాగాలని షేరి సతీష్ రెడ్డి కోరారు. పార్టీ మూల సిద్ధాంతాలు, విలువలను కాపాడుతూ కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.

తెలంగాణ రక్షణ సేనలోకి రాఘవపురం నాయకులు

మోతె, శుభోదయ డైనమిక్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతె మండలం రాఘవపురం ఎక్స్‌రోడ్‌కు చెందిన పలువురు నాయకులు కల్వకుంట్ల కవిత స్థాపించిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కుందూరు దేవేందర్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా సంజీవరావు నాయక్, మండల నాయకుడు ధరావత్ కృష్ణ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పంచజన్యాలే ఆకర్షణ: ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం అనే ఐదు లక్ష్యాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారింగుల శ్రీనివాస్ గౌడ్, బొర్రాజు రాములు యాదవ్, మద్ది శాంతమ్మ, మాజీ ఎంపీటీసీ భానోత్ మధు నాయక్, ఆటో యూనియన్ అధ్యక్షుడు పాలకురి శ్రీనివాస్ గౌడ్, కుంచం శ్రీహరి, యువ నాయకులు కారింగుల కిరణ్ గౌడ్, షేక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము,

108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో ప్రత్యేక పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమము ఉదయం 9-00 గంటలకు అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. ములుగు లింగం బాబు ధర్మపత్ని సత్యవతి దంపతులు మరియు కర్నాటి శ్రీనివాస్ ధర్మపత్ని పద్మావతి దంపతులు ఎంపీ లక్ష్మణ్ రావు ధర్మపత్ని లక్ష్మి శైలజ దంపతులు శాశ్వత అభిషేకం మరియు ఆకు పూజకు సహకరించినారు. ఈ కార్యక్రమంలో: -లి ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబీ రెడ్డి. ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు:- యరగాని సతీష్ గౌడ్ ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. అర్చకులు హరీష్ కుమారా చార్యులు, మరియు యరగాని నరసయ్య. బాలబోయిన వెంకట రత్నం. కిత వెంకటేశ్వరరావు. సత్యనారాయణ. సైదులు. వీరస్వామి. వెంకన్న. మరియు ఎం లక్ష్మి. అరుణమ్మ. సత్యవతి. నాగమణి. రమాదేవి. మమత. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

మూడు రోజులు వరి కోతలు వాయిదా వేయండి!

ఆర్నాబ్ తుఫాన్‌తో భారీ వర్షాల సూచన.. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోండి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచన

శుభోదయ డైనమిక్ వార్త, సూర్యాపేట బ్యూరో ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు మూడు రోజుల పాటు వరి కోతలను వాయిదా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. కోసిన ధాన్యం వర్షాలకు తడిస్తే నాణ్యత దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికే కోతలు పూర్తిచేసిన రైతులు ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాల్లో నిల్వ ఉంచి, టార్పాలిన్లు, ఇతర కవర్లతో కప్పి వర్షం నుంచి రక్షించుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.రైతులకు వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కల్పిస్తున్నారని, సామాజిక మాధ్యమాల ద్వారా కూడా అవసరమైన సమాచారాన్ని అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండి పంట నష్టాన్ని నివారించుకోవాలని సూచించారు.



సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన హరితహారం క్రీడా ప్రాంగణం

శుభోదయ డైనమిక్ న్యూస్ మునగాల అక్టోబర్ 27 ముందు ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ ఆక్రమణ భూమిలో గ్రామానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు ముస్లింల మెప్పు పొందేందుకు గాను గ్రామంలో ఈద్గా లేనందున ఆ స్థలాన్ని చదును చేయించుకొని ఈదుగా నిర్మించుకోండి అని చెప్పి అట్టి భూమిని ముస్లింలు జెసిబి తో చదును చేయించేందుకు సహకరిస్తున్నట్లు సర్పంచ్ తో పాటు కొంతమంది వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రస్తుతం హరితహారం నర్సరీ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న కొద్ది స్థలంలో సర్వీసు రోడ్డును ఆనుకొని ఏర్పాటు చేశారు దీనివల్ల మరిన్ని మొక్కలు నాటేందుకు స్థలం ఉండటం లేదు దీంతో పాటు ఇటీవల జాతీయ రహదారికి విస్తరణ జరగనున్నందున చీ ౧ 65- సిబ్బంది హా నర్సరీని తొలగించి వేరేచోట ఏర్పాటు చేసుకోవాలని కొలత పెట్టి చెప్పారు దీంతో నర్సరీని పల్లె ప్రకృతి వనం క్రీడా మైదానం ముందు ఉన్న ఈ అరెకరం స్థలంలో ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ పాలక వర్గం నిర్ణయించింది. ఈ క్రమంలో ముస్లింలు ఈద్గా నిర్మాణం కోసం అట్టి భూమిని చదును చేయించుకోవడంతో ఇటు నర్సరీ ఏర్పాటు అటు ఈద్గా నిర్మాణం వివాదాస్పదంగా మారింది. ఈ విషయమై సర్పంచ్ చల్లా గురవయ్య కొంతమంది పాలకవర్గం ఇటీవల జిల్లా కలెక్టర్కు స్థానిక మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి ఈద్గా నిర్మాణం జరపకుండా అడ్డుకోవాలని కోరారు ఆర్టి స్థలంలో హరితహారం నర్సరీ ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఫిర్యాదు చేసి రెండు వారాలు గడుస్తున్నా ఆఫీసర్లు పట్టించుకోకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలు ఈద్గా నిర్మాణం చేపడితే మాకు కూడా కుల దేవతల దేవాలయాల నిర్మాణానికి అట్టి స్థలాన్ని కేటాయించాలని గ్రామానికి చెందిన కొన్ని కుల సంఘాల వారు కోరుతున్నట్లు తెలిసింది ఈ విషయమై జిల్లా కలెక్టర్

ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణ గురికాకుండా కాపాడి అందులో నర్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కారంపూడిలో కూటమి హవా.. 15 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

18 నామినేషన్ల ఉపసంహరణ.. ఒకటి తిరస్కరణ

కారంపూడి, శుభోదయ డైనమిక్ తెలుగుదేశం పార్టీకి పట్టున్న కారంపూడి మండలంలో 2026 స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటింది. మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 34 నామినేషన్లు దాఖలు కాగా, 18 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మరో నామినేషన్ సరైన పత్రాలు లేకపోవడంతో తిరస్కరణకు గురైంది. దీంతో మిగిలిన 15 స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు మంగళవారం ప్రకటించారు.

తెలుగుదేశం పార్టీ నుంచి 11 మంది, జనసేన పార్టీ నుంచి నలుగురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఉపేంద్ర కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో గొర్రెమల్ల సౌజన్య (చిన్నగార్లపాడు), గమడి శ్రీనివాసరావు (చింతపల్లి), నల్లబోతుల కొండ (గాదివారిపల్లె), తండా మస్తాన్ (కారంపూడి), పలిశెట్టి రజిని (కారంపూడి), బాణావతు బాలు నాయక్ (కారంపూడి), బయనబోయిన వెంకటయ్య (మిరియాల), గోళ్ల సురేష్ యాదవ్, షేక్ సైదల్లి (ఒప్పిచర్ల), బొల్లేడి పద్మావతి, మద్దినేని వెంకాయమ్మ ఉన్నారు.

అలాగే జనసేన పార్టీ నుంచి పాలెపోగు నిర్మల, కామేపల్లి ఏడుకొండలు, దారువేముల నిర్మల, మామిడి దానయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు.

ఈ సందర్భంగా కూటమి నాయకులు అంజయ్య, పంగులూరి పుల్లయ్య, చప్పిడి రాము, మునుగోటి సత్యం తదితరులు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రాజకీయ పరిణామాలపై ప్రజలు తమ తీర్పు ద్వారా సమాధానం చెప్పారని వారు అభిప్రాయపడ్డారు. 15 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టం ముగిసింది.

పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

సూర్యాపేట జిల్లా ఎస్ పి నరసింహ ఐ పి ఎస్

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 27, సూర్యాపేట : పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం చౌరస్తా నుండి పిఎస్ఆర్ సెంటర్, కోర్టు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా వరకు పోలీసు అమరుల సంస్మరణ బైక్ ర్యాలీ నిర్వహించడం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అధికారులతో కలిసి జిల్లా ఖమ్మం చౌరస్తా వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించారు, పిఎస్అర్ సెంటర్, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వరకు జరిగినది. ఎస్వీ కళాశాల వద్ద పౌరులతో కలిసి జై జవాన్ , జై కిసాన్, జై పోలీస్ అంటూ, పోలీసు అమరవీరుల ఆశయాలను సాధిస్తాం అని పౌరులతో కలిసి నినాదాలు చేశారు. అమరుల స్మారకార్థం ఘనంగా నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో మరియు పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందని. ప్రతి పౌరుడు పోలీసు సమరవీరుల త్యాగాలను

స్మరించుకోవాలని, పోలీసు త్యాగాలకు గుర్తుగా ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో చట్టానికి లోబడి నడుచుకోవాలని సూచించారు, పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అర్మడ్ డిఎస్పీ నరసింహ చారి, సిఐ లు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, శివ కుమార్, ఆర్ఐ లు నారాయణ రాజు, ప్రవీణ్ కుమార్, జానయ్య, ఆర్ఎస్ఐ సురేష్, ఎస్ ఐ లు సందీప్, సాయిరాం, మహేష్, రహీముద్దిన్, కనకరత్నం, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి నిల్వలపై దృష్టి పెట్టాలి

ఉపాధి హామీ కూలీలకు సూచించిన మండల ప్రత్యేక అధికారి పార్థసారధి

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్: రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితుల ప్రభావం గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, నీటి నిల్వలను పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి పార్థసారధి సూచించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా రాయినిగూడెం గ్రామంలో చేపట్టిన మొక్కల పర్యవేక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకునేలా చర్యలు చేపట్టాలని

సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు, రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ.. భవిష్యత్‌లో నీటి కొరత ఏర్పడకుండా గ్రామంలో ముందస్తు ప్రణాళికతో నీటి నిల్వల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఊరికి ఊరకుంటలు, పొలాల్లో ఫామ్‌పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు, ఇతర నీటి నిల్వ నిర్మాణాలను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని సూచించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకుంటే భూగర్భ జలాలను పెంపొందించుకోవడంతో పాటు రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేష్, కార్యదర్శి సునీత, ఉపసర్పంచ్ నాగరాజు, మేటు శ్రీకాంత్, నియోజకవర్గ యువ నాయకుడు గుండు నరేష్, గుండు చిన్నమట్టయ్య, మమత, పద్మ, నాగమణి, గోపయ్య, వెంకన్న, సతీష్, హనుమంతు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి: పల్లా నర్సిరెడ్డి

నడిగూడెం, అక్టోబర్ 27 (శుభోదయ డైనమిక్ వార్త): ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు శ్రీరంగాపురం, చాకిరాల, రామాపురం, ఈకే పేట తండా, తెల్లబెల్లి, రత్నవరం గ్రామాల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ, 2023 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేలా గ్రామ కోఆర్డినేటర్లు కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకున్నప్పుడే ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును సమర్థంగా వినియోగించుకోగలరని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నల్లమాద నారాయణరావు, కూరాకుల కృష్ణమూర్తి, గ్రామ కోఆర్డినేటర్లు కృష్ణయ్య, రెడ్డిపల్లి శ్రీనివాస్, చింతలూరి రవి, సురేష్, సైదులు, వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి, పోలంపల్లి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, భూక్య వెంకన్న, మాజీ సర్పంచులు నాగేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత.. ఏఈ ప్రకటన

శుభోదయ డైనమిక్ న్యూస్ చిలుకూరు, అక్టోబర్ 27: చిలుకూరు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. 33/11 కేవీ చిలుకూరు సబ్‌స్టేషన్ పరిధిలో సోలార్‌కు సంబంధించిన విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు చేపట్టనున్న నేపథ్యంలో రేపు అనగా అక్టోబర్ 28, బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చిలుకూరు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ (ఆపరేషన్) తెలిపారు. ఈ అంతరాయం కారణంగా గృహ విద్యుత్ వినియోగదారులు, రైతులు, పారిశ్రామిక వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులను సురక్షితంగా, సకాలంలో పూర్తి చేసేందుకు ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. పనులు పూర్తయ్యే సమయాన్ని బట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో మార్పులు ఉండే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

బీమారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 27, సూర్యాపేట : ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ద్వారా ఇమ్మానుయేలు సార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జవ్వాజి జెస్సి కుమార్ పాములపహాడ్ వారి ఆధ్వర్యంలో, క్రీస్తు మహిమ చర్చి పాస్టర్ జి .జానయ్య ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి , షుగర్, ఎక్స్-రే, ఇ సి జి, కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేయడం జరిగింది అని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు. డాక్టర్స్ అంజని, యాసిన్, ఉత్తేజ్, సంపత్, కృష్ణా ప్రసాద్, మరియు ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్, ఇమ్మానుయేల్, ఫార్మసీ, స్వామి, సామ్ కంచి,ఎక్స రే : సమూయేల్, మరియు , సంఘ సభ్యుల సహకారంతో జరిగినది. ఈ కార్యక్రమనికి పెద్ద ఎత్తున గ్రామ వృద్ధులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో మున్సిపల్ జవాన్ కుమారుడి మృతి

భౌతికకాయానికి నివాళులర్పించిన సీఐటీయూ నాయకులు

కోదాడ, అక్టోబర్ 27 (శుభోదయ డైనమిక్ న్యూస్): కోదాడ మున్సిపాలిటీలో జవాన్‌గా పనిచేస్తున్న పుల్లయ్య కుమారుడు సోమపంగు అఖిల్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి సీఐటీయూ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోటగిరి వెంకట నారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు ఎం. ముత్యాలు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు కొమ్ము నాగేశ్వరరావు, కార్యదర్శి నాగమణితో పాటు కుడుముల గోపి, దేవిక, ధనమ్మ, బెనర్జీ, వై.వి., కమలమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అఖిల్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని వారు ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు కరపత్రం విడుదల

2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

నడిగూడెం, అక్టోబర్ 27 (శుభోదయ డైనమిక్ వార్త): 2027లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సూచించారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణితో పాటు అధ్యాపకులకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాల, తేజ ఫార్మసీ కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో పాటు ఇతర అర్హులైన పట్టభద్రులు కూడా కోదాడ ఎంఎస్ విద్యాసంస్థల కార్యాలయం ద్వారా ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధిత పిల్లల కోసం రక్తదాన శిబిరం

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం

నడిగూడెం, అక్టోబర్ 27 (శుభోదయ డైనమిక్ వార్త): కోదాడ సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తలసేమియా బాధిత పిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల ఎస్సై తేజస్విని ఆధ్వర్యంలో ఈకే పేట తండాకు చెందిన రాము నాయక్ యూత్ సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాము నాయక్, వీరబాబు, చాంప్లా నాయక్, వెంకటేశ్వర్లు, కిషోర్ తదితరులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తలసేమియా బాధిత పిల్లలకు రక్తం ఎంతో అవసరమని, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయవచ్చని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. "నేను గర్వంగా రక్తదాతను" (× ఖఎ ఖ జూతీశీబ‌ ద‌ీశ్రీశీ‌ ఐశీఅశీతీ) అనే సందేశంతో యువత రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

అర్హులైన పట్టభద్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్

నడిగూడెం, అక్టోబర్ 27 (శుభోదయ డైనమిక్ వార్త): వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, సంబంధిత పత్రాలపై గెజిటెడ్ అధికారి సంతకం

చేయించిన అనంతరం వాటిని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించి ఓటు హక్కును పొందాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే నెల 6వ తేదీ వరకు గడువు ఉన్నందున అర్హులైన పట్టభద్రులు నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుండు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

పెద్దగట్టు జాతరపై యాదవులకే పూర్తి అధికారం కల్పించాలి

రూ.100 కోట్ల నిధులు కేటాయించాలి.. బొల్లం మల్లయ్య యాదవ్, వట్టే జానయ్య యాదవ్

శుభోదయ డైనమిక్ న్యూస్, సూర్యాపేట: శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించి, అభివృద్ధి పనుల కోసం రూ.100 కోట్లు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బీసీ నాయకులు వట్టే జానయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. తగుళ్ల జనార్దన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జాతర నిర్వహణలో యాదవులకే పూర్తి అధికారాలు, నిర్ణయాధికారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆరు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే జాతర అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. యాదవులను పేరుకే చైర్మన్లుగా నియమించి, కీలక నిర్ణయాలు ఇతరుల చేతుల్లో పెట్టే విధానాన్ని మార్చాలని నాయకులు స్పష్టం చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే ఎన్నికల్లో రాజకీయ చైతన్యం తీసుకొస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు యాదవ నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి సన్నిధిలో ఘనంగా 219వ అన్నప్రసాద వితరణ

నాలుగున్నరేళ్లుగా దిగ్విజయంగా కొనసాగుతున్న అన్నదానం

కోదాడ శుభోదయం డైనమిక్ వార్త అక్టోబర్ 27 కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో మంగళవారం 219వ అన్నప్రసాద వితరణ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ నెల సాయికృష్ణ, చంద్రమౌళిచారి, నాగరాజుతో పాటు నెలవారీ చందాదారులు దాతలుగా నిలిచారు. ఈ వేడుకలో సుమారు 380 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.గత నాలుగున్నరేళ్లుగా భక్తులు, దాతల సహకారంతో ఈ సేవ నిరంతరం కొనసాగుతుండటం విశేషం. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు జూకూరి అంజయ్య అధ్యక్షతన అన్నదానం కొరకు నిరంతరం శ్రమిస్తున్న నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావును ఘనంగా సన్మానించారు. ఆయన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆకుల పుల్లారావు, తిరుపతయ్య, వి. రామారావు, పెద్ది శేషు, మధు, ఉమామహేశ్వరరావు, శిరీష, శ్రీనివాసరావు, రవీంద్ర, లక్ష్మయ్య, నరేష్, కృష్ణమూర్తి, బ్యాటరీచారి, బి.ఎల్.ఎన్. రెడ్డి, సత్యం, డాక్టర్ శ్రీకాంత్, నాగమణి, రంగా శ్రీను, ప్రకాష్, అప్పారావు, లక్ష్మారెడ్డి, గాంధీ, రాంప్రసాద్, పవన్, రామకృష్ణ, అర్చకులు వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితర ప్రముఖులు పాల్గొన్నారు.219వ అన్నప్రసాద వితరణలో సన్మానం అందుకుంటున్న దేవరశెట్టి హనుమంతరావు.

క్రీడలతోనే క్రమశిక్షణ.. ఆత్మవిశ్వాసం

పీఎం శ్రీ జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్‌లో ఎంఈఓ శ్రీనివాసరావు

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 27, సూర్యాపేట : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గౌడ్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పీఎం శ్రీ జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్‌కు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చాటితే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హరికృష్ణ, హెచ్ఎం గోలి పద్మ, ఆంధ్రయ్య, ఆర్గనైజింగ్ కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి కెపిహెచ్ బి కాలనీలో ఓ కుటుంబం ఆత్మహత్య

మేడ్చల్ - మల్కాజ్ గిరి అక్టోబర్ 27 శుభోదయ డైనమిక్ : కేపీహెచ్ కాలనీ పరిధిలో ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. పశ్చిమ బెంగాల్ కు చెందిన గోపీనాథ్, సమత 2023లో ప్రేమ వివాహం చేసుకుని.. కేపీహెచ్ బి మూడో ఫేజ్లో నివాసం ఉంటున్నారు. వీరికి రెండేళ్ల పాప ఉంది. మంగళవారం ఉదయం నుంచి ఇంటి తలుపులు తీయకపోవడంతో స్థానికులకు అనుమానం వచ్చి డయల్ 112కి ఫోన్ చేసి సమాచారం అందించారు. పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని తలుపులు పగలగొట్టి చూడగా.. గోపీనాథ్, సమత డైనింగ్ హాల్లో ఉరివేసుకొని కనిపించారు. బెడ్రూమ్లో పాప విగతజీవిగా కనిపించింది. పాపని



చంపేసి ఆ తర్వాత దంపతులిద్దరూ ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదని.. బలవన్మరణానికి ముందు గోపీనాథ్, సమత గోడపై రాసినట్టు పోలీసు గుర్తించారు. గోపీనాథ్ సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోదాడలో ప్రైవేట్ స్కూల్లో దారుణం - విద్యార్థులను చిత్రహింసలు

వార్డెన్ ఫోన్ పోయిందంటూ 25 మంది పిల్లలను చావబాదిన వైనం

కోదాడ శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 27 కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో దారుణం వెలుగులోకి వచ్చింది. హాస్టల్ వార్డెన్ తన ఫోన్ పోయిందనే నెపంతో 25 మంది విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టి చిత్రహింసలకు గురిచేశాడని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆందోళనకు గురైన పిల్లల తల్లిదండ్రులు ఈరోజు స్కూల్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు కూడా స్కూల్ కు చేరుకుని నిరసన తెలిపారు. స్కూల్

ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో వివాదం మరింత ఉధృతమైంది. స్కూల్ చైర్మన్ ఇప్పటివరకు స్పందించకపోవడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, బాధ్యులైన వార్డెన్, చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని స్కూల్ కు తాళాలు వేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

హుజూర్‌నగర్‌లో యువకుడి ఆత్మహత్య

శుభోదయం డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంలోని హరిజనవాడ కాలనీలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. హరిజనవాడకు చెందిన కస్తాల యేసుపాదం కుమారుడు కస్తాల మధు (21) సీసీ కెమెరాల పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం (27-10-2026) మధ్యాహ్నం సమయంలో తన సొంత నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువకుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

కూటమి ప్రభుత్వంలోనే పేదలకు సముచిత స్థానం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి,శుభోదయ డైనమిక్ బొల్లాపల్లి మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.మండలంలో ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 56 నామినేషన్లు దాఖలు కాగా, ఐదు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, 30 నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్ వీడియో తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, ఏకగ్రీవ ఎన్నికలను ప్రజల తీర్పుగా భావిస్తున్నామని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.మేళ్లవాగు ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన గరికపాటి అంజమ్మ శ్రీనివాసరావు సమీప గ్రామాలైన పొడిపాడు, మేళ్లవాగు అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రెడ్డిపాలెం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మంచ కుమారి మరియదాసును స్థానిక నాయకులు అభినందించారు. పార్టీ బలోపేతానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేళ్లవాగు మాజీ సర్పంచ్ రాయరపు పుల్లయ్య చౌదరి, జయంతిపురం టీడీపీ నాయకుడు నగరికంటి చిన్న లక్ష్మయ్య, మంచ థామస్ తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలను అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

శుభోదయ డైనమిక్, పల్నాడు బ్యూరో నరసరావుపేటలో నిర్వహించిన అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వై. నీరజ్ డిస్కస్ త్రోలో ప్రథమ, హ్యామర్ త్రోలో తృతీయ స్థానం, షేక్ సఫియా డిస్కస్ త్రోలో ప్రథమ, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం సాధించారు. కె. వెంకట శివ సాయి షాట్‌పుట్‌లో ద్వితీయ, షేక్ ఫయాజ్ ట్రిపుల్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బూరుగడ్డ బాలికల ఎంపిక

సూర్యాపేట జిల్లా మహిళల కబడ్డీ జట్టులో తురక హర్షిత, మేరిగ హర్షితకు చోటు

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా మహిళల కబడ్డీ జట్టు ఎంపికైంది. ఈ జట్టులో బూరుగడ్డ గ్రామానికి చెందిన తురక హర్షిత, మేరిగ హర్షిత ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికై, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి సూర్యాపేట జిల్లాకు, బూరుగడ్డ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. క్రీడాకారిణులకు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమ బోర్‌వెల్స్, వాటర్ ట్యాంకర్ల దందాపై హైడ్రా ఉక్కుపాదం

మేడ్చల్ -మల్కాజ్ గిరి అక్టోబర్ 27 శుభోదయ డైనమిక్ : నగర పరిసరాల్లో అక్రమంగా భూగర్భ జలాలను వెలికితీస్తూ వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్న వారిపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు కొరడా ఝుళిపించారు. నగరంలోని చెరువులు, జలవనరుల పరిసరాల్లో అనధికారికంగా నిర్వహిస్తున్న బోర్‌వెల్స్, నీటి ట్యాంకర్ల దందాపై మంగళవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. జీడిమెట్ల--కొంపల్లి పరిధిలోని ఫాక్స్ సాగర్ సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న వాణిజ్య బోర్‌వెల్స్‌పై హైడ్రా అధికారులు దాడులు నిర్వహించారు. ఇటీవల మాదాపూర్‌లోని తమ్మిడికుంట, సున్నం చెరువుల పరిసరాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు తాజాగా ఫాక్స్ సాగర్ ప్రాంతంలో అక్రమ నీటి వ్యాపారాన్ని గుర్తించారు.

ఈ దందాలో భాగంగా వాణిజ్య నీటి ట్యాంకర్లపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు(హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) పేరుతో నకిలీ స్టిక్కర్లు అతికించి, అధికారుల తనిఖీల నుంచి తప్పించుకుంటున్నట్లు గుర్తించారు. షిప్పింగ్ కంటైనర్ల మధ్య రహస్యంగా ట్యాంకర్లలో నీటిని నింపుతున్న నిర్వాహకులను హైడ్రా బృందాలు పట్టుకున్నాయి. అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకుని, ఈ

దందాతో సంబంధం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఏడు అక్రమ బోర్‌వెల్స్‌ను వాటికి అనుసంధానంగా ఏర్పాటు చేసిన విస్తృత పైపులైన్లతో సహా అధికారులు తొలగించారు. అదేవిధంగా ప్లాస్టిక్ నీటి కంటైనర్లు నిల్వ ఉంచిన భారీ షెడ్లను ఖాళీ చేయించి, కొత్త బోర్‌వెల్స్ తవ్వేందుకు ఏర్పాటు చేసిన పరికరాలను కూడా తొలగించారు.

స్థానికులకు ఊరట

అక్రమంగా భూగర్భ జలాలను తోడేస్తూ నిర్వహిస్తున్న వాణిజ్య నీటి వ్యాపారం కారణంగా భూగర్భ జలమట్టం పడిపోవడంతో పాటు తమ ఇళ్లకు అందుబాటులో ఉండే నీటి సరఫరాపై ప్రభావం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులు వేగంగా స్పందించి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని కోరుతున్నారు.

అస్తవ్యస్తంగా రెవెన్యూ వ్యవస్థ.. ప్రజలకు తప్పని తిప్పలు!

నెల రోజులుగా పనిచేయని భూభారతి ప్రింటర్..
సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించాల్సి వస్తోందంటూ ఆరోపణలు
అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించేనా?

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ ప్రాంతంలో రెవెన్యూ సేవలపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సకాలంలో జరగకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భూభారతి సేవలకు సంబంధించిన ప్రింటర్ నెల రోజులుగా పనిచేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భూ సంబంధిత పత్రాల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కుల, ఆదాయ, ఫ్యామిలీ సర్టిఫికెట్ల కోసం దళారులను ఆశ్రయించాల్సి వస్తోందని కొందరు ప్రజలు ఆరోపిస్తున్నారు. నేరుగా కార్యాలయానికి వెళితే పనులు ఆలస్యమవుతున్నాయని, డబ్బులు చెల్లిస్తే త్వరగా పనులు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది. ప్రజలకు పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, దళారుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారా? రెవెన్యూ కార్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు సత్వర సేవలు అందిస్తారా? లేక ప్రజలకు ఈ తిప్పలు తప్పవా? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి.

బోడుప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

మేడ్చల్ -మల్కాజ్ గిరి, అక్టోబర్ 27 శుభోదయ డైనమిక్ : బాలల భద్రత, హక్కులు, లైంగిక నేరాల నుంచి రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం బోడుప్పల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పోక్సో చట్టం--2012పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి బాలభాస్కర్, జిల్లా పోలీసు అధికారి ప్రియాంక, మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి. జలంధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలలకు కల్పించిన చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను పిల్లలు గుర్తించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా, తమకు అసురక్షితంగా అనిపించినా భయంతో మౌనంగా ఉండకూడదని, వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించేందుకు పోక్సో చట్టం ప్రత్యేక న్యాయపరమైన రక్షణ కల్పిస్తుందని అధికారులు వివరించారు.

మహిళలు, బాలికల భద్రతను పరిరక్షించడంలో, వేధింపులను

అరికట్టడంలో షీ టీమ్స్ పోషిస్తున్న పాత్రను అధికారులు వివరించారు. వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసే విధానం, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ మార్గాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. మహిళలు, బాలికల రక్షణలో షీ టీమ్స్ కీలక పాత్ర మహిళలు, బాలికల భద్రతను పరిరక్షించడంలో, వేధింపులను అరికట్టడంలో షీ టీమ్స్ పోషిస్తున్న పాత్రను అధికారులు వివరించారు. వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసే విధానం, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ మార్గాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. బాలల రక్షణ, చట్టపరమైన హక్కులు, లైంగిక నేరాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద ఘటనలు ఎదురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

దైవిక వ్యర్థాల సేకరణ' ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన సీబీఎంసీ

మెడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 27 శుభోదయ డైనమిక్ :పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) 'దైవిక వ్యర్థాల సేకరణ' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా స్థానిక దేవాలయాలు, మార్కెట్లు, నివాస ప్రాంతాల నుంచి పూజా సామగ్రి, పూలమాలలు, కొబ్బరి చిప్పలను మున్సిపల్ సిబ్బంది క్రమబద్ధంగా సేకరించనున్నారు. మంగళవారం పారిశుద్ధ్య విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) వర్షిణి, జవాన్ నర్సింగ్ రావు, ఎస్ఎఫ్ఏలు భోళా శంకర్, నాగరాజు స్థానిక కొబ్బరి చిప్పల వ్యాపారులతో సమావేశమై ఈ కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. కొబ్బరి చిప్పలు, పూజా వ్యర్థాలను రోడ్లపై పడవేయకుండా, మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన నిర్దేశిత సేకరణ కేంద్రాల్లో మాత్రమే వేయాలని వ్యాపారులు, ప్రజలకు సూచించారు.

సేకరించిన కొబ్బరి చిప్పలను బయో బ్రికెట్లుగా, సేంద్రియ ఎరువులుగా తయారు చేసేందుకు ప్రణాళికలు

రూపొందించినట్లు ఏఈఈ వర్షిణి తెలిపారు. వ్యర్థాల నిర్వహణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కూడా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

రోడ్లపై పడేసిన కొబ్బరి చిప్పల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని, తద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వర్షిణి వివరించారు. ఈ



కార్యక్రమం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చని తెలిపారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం కోసం మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ కార్యక్రమానికి వ్యాపారులు, ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

ఉప్పల్ న్యూ భరత్ నగర్ లో ఓ ఇంట్లో భారీ చోరీ

మేడ్చల్ - మల్కాజ్ గిరి,అక్టోబర్ 27, శుభోదయ డైనమిక్ : ఉప్పల్లో ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. సుమారు 48 తులాల బంగారాన్ని దొంగలు అపహరించారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.ఉప్పల్ న్యూ భరత్ నగర్లో నివాసం ఉంటున్న గంగం భాస్కర్ రెడ్డి బాలమణి దంపతులు సోమవారం మధ్యాహ్నం కొమురవెల్లికి వెళ్లారు. మంగళవారం ఉదయం పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో వెంటనే చుట్టుపక్కల వారిని పిలిచి పరిశీలించగా చోరీ జరిగిన విషయం వెలుగుచూసింది.సమాచారం అందుకున్న ఇంటి యాజమాని వెంటనే బయలుదేరి ఇంటికి వచ్చి పరిశీలించారు. సుమారు 48 తులాల బంగారం, 1.5 కేజీల వెండి, రూ.3.5 లక్షల నగదు చోరీకి గురైనట్లు ఉప్పల్ పోలీసులకు ఇంటి యజమాని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు అమరం...వారి సేవలు చిరస్మరణీయం

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం సందర్భంగా బైక్ ర్యాలీ

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్ ।అక్టోబర్27

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. శాంతిభద్రతల పట్ల పోలీసులకున్న నిబద్ధతను అమరుల పట్ల ఉన్న గౌరవాన్ని చాటిచెప్పిన ఈ బైక్ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రజల రక్షణ శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి ఇందిరా చౌక్ వరకు వలయాకారంగా సాగిన ఈ బైక్ ర్యాలీలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ చలికంటి నరేష్ మాట్లాడుతూ... సమాజంలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజల భద్రత కోసం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు వెలకట్టలేనివన్నారు వారి త్యాగాలు స్మరణీయమని వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

శుభోదయ డైనమిక్ న్యూస్ ,హుజూర్‌నగర్: నేటి ఆధునిక కాలంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ ముప్పులపై హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో, పోలీస్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, లోన్ యాప్‌ల వేధింపులు, ఇటీవల కాలంలో ఎక్కువవుతున్న 'డిజిటల్ అరెస్ట్' స్కామ్‌లు, ఫిషింగ్ లింకులు మరియు సోషల్ మీడియా భద్రతపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని, ఆన్‌లైన్ లోన్ యాప్‌ల ఉచ్చులో పడొద్దని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా విద్యార్థులు, యువత ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మందుల కంపెనీల కోసమే మొత్తం వ్యవస్థ పనిచేస్తోందా?

ఔషధాల ఎంఆర్‌పీకి, రీటైలర్లు కొను గోలు చేసే ధర మధ్య భారీ వ్యత్యాసం ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అస హనం వ్యక్తం చేసింది. ఔషధ తయారీ దారులకు అనుకూలంగా వ్యవస్థ మొత్తం ఎందుకు పనిచేస్తోందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మందుల ధరల నియంత్రణకు బాధ్యత వహించే నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) కూడా పూర్తిగా నిర్వీర్యమైన సంస్థలా కనిపిస్తోందని వ్యాఖ్యానించింది. దేశంలో మందుల ధరల దాఖలపై రెండు పిటిషన్లపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. మందుల ఎంఆర్‌పీకి, రిటైలర్లకు వాటిని విక్రయించే ధరకు మధ్య ఉన్న భారీ తేడాను ప్రస్తావిస్తూ, ఇలాంటి పరిస్థితి ప్రభుత్వ పర్యవేక్షణలోనే కొనసాగుతోందని పేర్కొంది. ఔషధ తయారీదారులకు ప్రయోజనం చేకూర్చేలా మొత్తం వ్యవస్థ ఎందుకు పనిచేస్తోందని ప్రశ్నించింది. ఇదంతా ప్రభుత్వ కళ్ల ముందే జరుగుతోందని వ్యాఖ్యానించింది. ధరల వ్యత్యాసాన్ని ఇలాగే నియంత్రణ లేకుండా కొనసాగనివ్వాలా? అని నిలదీసింది. ఇదంతా ప్రభుత్వ కళ్ల ముందే జరుగుతోందని వ్యాఖ్యానించింది.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA